

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న టౌన్ ప్లానింగ్ సీపీ తులసీరాం

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి టౌన్‌ప్లానింగ్‌కు 13, శానిటేషన్‌కు 3, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ పార్క్స్ నిర్వహణపై ఒక్కొక్కటి చొప్పున మొత్తం 19 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ఆదేశాల మేరకు ఫిర్యాదులను ఆన్‌లైన్ చేసి పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ అధికారులకు పంపించినట్లు ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ జోనల్ సీపీ తులసీరాం, ఎస్ఈ చిన్నారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా అక్రమ పార్కింగ్‌తో ఇబ్బందులు



వార్డు ఆఫీస్‌కు వెళ్లే మార్గంలో రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అక్కడ జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం ఉంది. దానికి ఎదురుగా రమ్య గ్రౌండ్‌లో పిల్లలు ఆడుకుంటూ ఉంటారు. దాని వెనుక బాల్‌బ్యాడ్మింటన్ కోర్టు. ఇక జేఎన్‌టీయూ రోడ్డు, ఎంఐజీ బస్టాపు, చైతన్య ఫుడ్ కోర్టు, టెంపుల్ బస్టాపు, ఎస్ఎస్ఎల్ మాల్ పరిసర ప్రాంతాల నుంచి వార్డు కార్యాలయానికి ఉద్యోగులతో పాటు ప్రజలు వస్తుంటారు. ఆ మార్గంలో ఏదైనా ఒక వాహనం నిలిచిపోయిందంటే చాలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సిందే. ఈ మార్గంలో ఇరువైపులా రోజుల తరబడి వాహనాలు పార్కింగ్ చేస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసులకు మాత్రం రమ్య గ్రౌండ్ ముందున్న వాహనాలకు ఛలాన్లు విధించడంపై ఉన్న శ్రద్ధ అక్రమ పార్కింగ్‌పై లేదని ఎంఐజీ నివాసితులు చెబుతున్నారు. వారాలు, నెలల తరబడి పార్కింగ్‌లో ఉంటున్న వాహనాలను ఇక్కడి నుంచి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 25, వంకాయ 45, బెండకాయ 45, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 40, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, గోబిపువ్వు 30, దొండకాయ 55, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 70, బీట్‌రూట్ 40, క్యాప్సికం 40, ఆలుగడ్డ 26, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఉత్సాహంగా కార్తీక వనభోజనాలు



కార్యక్రమానికి హాజరైన ఐదోఫేజ్ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఐదోఫేజ్ హెచ్ఐజీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. తొలుత కార్తీక పూజలు చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. పరిచయ కార్యక్రమం, క్విజ్, ఆటల పోటీలు నిర్వహించి కాలనీవాసులు రోజంతా ఉత్సాహంగా గడిపారు.

ఇళ్ల మధ్య చెత్తతో ఇబ్బందులు



లైబ్రరీ పార్కు వద్ద వాహనాల మధ్య వేసిన వ్యర్థాలు

అల్లాపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ కాలనీలో చెత్త సమస్య స్థానికులను ఇబ్బంది పెడుతోంది. కాలనీలోని లైబ్రరీ పార్కు సమీపంలో ఖాళీ ప్లాటు ఉండటంతో చుట్టు పక్కల వారు కొందరు చెత్తను తెచ్చి అక్కడ డంప్ చేస్తున్నారు. ఓ పక్క పార్కు, మరో పక్క ఖాళీ ప్లాటు ఉండటంతో చెత్త వేసే సమయంలో ఎవరూ చూడరన్న ఉద్దేశంతో అలా చేస్తున్నారని, దాని కారణంగా సమీపంలోని ఇళ్ల నివాసితులకు ఇబ్బంది కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైబ్రరీ పార్కుకు ఉత్తర భాగంలో జనావాసాలు ఉన్నా, జనసంచారం తక్కువగా ఉండటంతో ఈ ఇబ్బంది తలెత్తుతోందని స్థానికులు అంటున్నారు. జీహెచ్ఎంసీ సిబ్బంది కూడా చెత్తను ఎప్పటికప్పుడు తరలిస్తున్నా సమస్యకు పరిష్కారం లభించడం లేదని, రోజంతా గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

చెత్త సేకరణ కార్మికులకు అవార్డులు అందజేత



కార్మికులకు అవార్డులు అందజేస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి

గచ్చిబౌలి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే ఆటో కార్మికులకు ఉపకమిషనర్ ప్రశాంతి అవార్డులు అందజేశారు. సర్కిల్ పరిధిలో క్రమం తప్పకుండా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్న వారిని గుర్తించి ప్రతినెలా వారికి అవార్డులు అందజేసి సత్కరిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ. కార్మికులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చెత్త సేకరిస్తున్న కార్మికులను సత్కరిస్తామని చెప్పారు. గోపాల్, రాములు, నర్సింహ, సురేష్, సూర్యనారాయణ, విజయ్‌లను సత్కరించి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భయపెడుతున్న వీధి కుక్కలు

- కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెల రోజుల్లో 758 కుక్కకాటు కేసులు
- రోడ్లపై తిరగాలంటే భయపడుతున్న ప్రజలు
- పిల్లల విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు
- నియంత్రణ చర్యలు చేపట్టని అధికారులు

కూకట్‌పల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. పలు కాలనీల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా స్థానికులను వెంటాడి కరుస్తున్నాయి. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో గత నెల రోజుల్లో 758 మందికి కుక్కకాటు ఇంజక్షన్‌లు ఇచ్చారు. ప్రతిరోజూ 20కి పైగా కుక్కకాటు బాధితులు ఒక్క బాలానగర్ పీహెచ్‌సీ పరిధిలోనే ఉంటే మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉందో లెక్కలు చూస్తే అర్థమవుతుంది.

కార్మికులపై దాడి..

కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేటతో పాటు పలు డివిజన్‌లలో నిత్యం ఎక్కడో ఓ చోట ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారు. కుక్కల నియంత్రణ అధికారులు కుక్కలను పట్టుకుని స్టెరిలైజేషన్ చేసి తిరిగి వాటిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలివేస్తున్నారు. దీంతో పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. బాలానగర్‌లో ఆదివారం ఉదయం రోజులాగే పారిశుధ్య పనిచేస్తున్న సమయంలో మానసికంగా బాగాలేని వీధి కుక్క ఒక్కసారిగా కార్మికులపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయానికి కారణమైన కుక్కను కుక్కల నియంత్రణ అధికారులు అదేరోజు సాయంత్రం పట్టుకున్నారు. కార్మికులకు యాంటీ రేబీస్ ఇంజక్షన్ ఇచ్చారు.

సుప్రీంకోర్టు ఆదేశాలు ఇలా..

వీధి కుక్కల దాడుల విషయంలో ఇటీవలే సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. జనాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలలో వీధి కుక్కలను నియంత్రించాలని అధికారులకు పలు సూచనలు చేసింది. ఈ విషయమై కూకట్‌పల్లి వెటర్నరీ డాక్టర్ దీపాంకర్‌ను వివరణ కోరగా ఇప్పటికే విద్యా సంస్థలు, జిమ్‌లు, ఆస్పత్రులు, బస్టాండ్ తదితర ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.

చిన్నపిల్లల పరిస్థితిపై ఆందోళన..

రోడ్లపై వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా వీధి కుక్కలు దగ్గరకు వచ్చి దాడులు చేస్తున్నాయి. పెద్దలు కుక్కల దాడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తారు. అయినప్పటికీ ఒక్కోసారి కుక్కకాటు నుంచి తప్పించుకోలేదు. మరి చిన్నపిల్లల పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కుక్క దాడిలో అయిన గాయాన్ని చూపుతున్న పారిశుధ్య కార్మికురాలు

కుక్కకాటును నిర్లక్ష్యం చేయొద్దు

కూకట్‌పల్లిలోని పలు పీహెచ్‌సీలలో కుక్కకాటు ఇంజక్షన్‌లు అందుబాటులో లేకపోవడంతో అందరికి ఇక్కడే ఇంజక్షన్‌లు ఇస్తున్నాం. అక్టోబరు మాసంలో 758 మందికి ఇంజక్షన్‌లు ఇచ్చాం. నవంబరులో 7వ తేదీ వరకు 194 ఇంజక్షన్‌లు ఇచ్చాం. కుక్కకాటును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు. వెంటనే సమీపంలోని ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని టీకా వేయించుకోవాలి. 3, 7, 28 రోజుల్లో టీకాలు తప్పకుండా తీసుకోవాలి.

- డాక్టర్ పద్మావతి, బాలానగర్ పీహెచ్‌సీ



రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడాలి

- బాలానగర్ ఇన్‌చార్జి డీసీపీ కోటిరెడ్డి
- 20 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్




రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న బాలానగర్ ఇన్‌చార్జి డీసీపీ కోటిరెడ్డి

కూకట్‌పల్లి/జీడిమెట్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రౌడీ షీటర్లు నేరప్రవృత్తిని వీడాలని బాలానగర్ ఇన్‌చార్జి డీసీపీ కోటిరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా, ఇటీవల జగద్గిరిగుట్టలో జరిగిన రౌడీషీటర్ హత్య నేపథ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని 20 మంది రౌడీషీటర్లకు సోమవారం బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా, నేరప్రవృత్తిని వీడకుండా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే నగర బహిష్కరణ, పీడీ యాక్ట్ నమోదు చేయడంతో పాటు బైండోవర్ చేస్తామన్నారు. పాత నేరాలలో పొందిన బెయిల్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని డీసీపీ హెచ్చరించారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఆయా సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలని, బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రౌడీషీటర్ల కదలికలపై అనుమానం వస్తే వెంటనే అదుపులో తీసుకుని బైండోవర్ చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లతో బాండ్ పేపర్‌పై చట్ట వ్యతిరేక చర్యలలో పాల్గొనబోమని లిఖిత పూర్వకంగా హామీ తీసుకుని, రెండు లక్షల సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, జీడిమెట్ల సీఐ శ్యామ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ సెంటర్‌గా మారిన షీ టాయిలెట్

- ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు
- ఆదాయ వనరులుగా మారుతున్న వైనం
- పర్యవేక్షణ పట్టించుకోని అధికారులు
- మండిపడుతున్న ప్రజలు

మియాపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యం కోసం జీహెచ్ఎంసీ అందుబాటులోకి తెచ్చిన షీ టాయ్‌లెట్‌లు కొందరికి ఆదాయ వనరులుగా మారాయి. జీహెచ్ఎంసీ దగ్గర కేవలం రూ.600లకు అద్దెకు తీసుకున్న కొందరు దానిని ప్రైవేట్ వ్యక్తులకు రోజుకు రూ.1500లకు అద్దెకు ఇచ్చి వ్యాపారం చేసుకుంటున్నారు. ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన షీ టాయ్‌లెట్‌లు నిర్వహించకుండా ప్రైవేటు వ్యక్తులకు హోటల్ నిర్వహించుకునేందుకు ఇచ్చిన వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మియాపూర్ మైత్రీ కమాన్ వద్ద మహిళల కోసం ప్రత్యేకంగా షీ టాయ్‌లెట్‌ను జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. లీజుకు తీసుకున్న వారు కొన్నాళ్ల పాటు బాగానే నిర్వహించారు. అయితే కొన్ని నెలలుగా నిర్వహణ లేకుండా వదిలేశారు. పనికి రాకుండా మారిన టాయ్‌లెట్ కంటైనర్‌కు తాళాలు వేసి ఉంచారు. తర్వాత ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇచ్చారు. ఒకప్పటి షీ టాయ్‌లెట్ నేడు టిఫిన్ హోటల్‌గా మారింది. సంబంధిత అధికారులు దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



మూతబడిన షీ టాయిలెట్ కంటైనర్‌లో ఏర్పాటు చేసిన హోటల్

సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి'

పేట్‌బషీరాబాద్/ కుత్బుల్లాపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని జీఎం మాధవి, కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహ, గాజులరామారం డీసీ మల్లారెడ్డిలు తెలిపారు. కుత్బుల్లాపూర్‌లో ఇంజనీరింగ్ విభాగానికి ఒక్క ఫిర్యాదు, రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీలోని జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో 7 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజావాణి ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను వారు ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

గాజులరామారం: రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి కాంగ్రెస్ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, మాజీ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, బస్తీవాసులు పాల్గొన్నారు.



స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని గాజులరామారం డీసీకి ఫిర్యాదు పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతిచెందిన వ్యక్తి

చందానగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్ 6 వెలుపల ఈ నెల 9న మధ్యాహ్నం సుమారు 40 ఏళ్ల వయసున్న వ్యక్తి పడిఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చెరుకుని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. వివరాల కోసం 9490 617118, 87126 63184 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

● రోడ్డుపై కంకరతో ప్రమాదాలు



కుత్బుల్లాపూర్ డివిజన్ నవోదయనగర్ నుంచి అంబేద్కర్‌నగర్ వెళ్లే రహదారిపై కంకరతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లను శుభ్రం చేయించి ప్రమాదాలను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

- కుత్బుల్లాపూర్, (ఆంధ్రజ్యోతి)

● పందుల బెడద నుంచి కాపాడాలి



గాజులరామారం డివిజన్‌లోని కమలమ్మనగర్‌కాలనీ నుంచి దేవేందర్‌నగర్‌కు వెళ్లే రోడ్డులో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలకు అడ్డు తగులుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అధికారులు స్పందించి, పందుల బెడద నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

- గాజులరామారం, (ఆంధ్రజ్యోతి)

మొగులమ్మ కాలనీలో పాస్టర్స్ ఫెలోషిప్



పాస్టర్స్ ఫెలోషిప్ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ కాలనీలోని సీబీసీ ప్రార్థన మందిరంలో పాస్టర్ శామ్యూల్ ఆధ్వర్యంలో సోమవారం పాస్టర్స్ ఫెలోషిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాస్టర్లు ఇశ్రాయిల్, సత్యంరాజు, దేవదాసు, జాన్‌పాల్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్‌నగర్‌కు చెందిన షేక్ సిరాజ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హోప్ ఆఫ్ హంగర్ సంస్థ సహకారంతో వైద్యం కోసం రూ.5వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పేద ప్రజలకు సాయం చేస్తున్న సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రవికిరణ్, కృష్ణారావు, మీరయ్య, షహీరా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఆరుగురి రిమాండ్

హైదర్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే రెండు కుటుంబాల మధ్య ఘర్షణను అడ్డుకోబోయిన ఒక వ్యక్తి హత్యకు గురయ్యారు. కేపీహెచ్‌బీ కాలనీలో మూడు రోజుల క్రితం జరిగిన హత్య కేసులో 6 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీకి చెందిన హనుమంతు, తిరుమలనాయుడు వారి కుటుంబాలతో సహా కేపీహెచ్‌బీలో ఉంటూ పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్నారు. ఇటీవల వారి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి తనను కూడా పారిశుధ్య కార్మికునిగా ఉద్యోగం ఇప్పించాలని కోరాడు. వీరు దాన్ని పట్టించుకోకపోవడంతో హనుమంతు, తిరుమల నాయుడిపై ఆగ్రహం పెంచుకున్న రాజు, ఇతరులతో కలిసి వారిపై ఘర్షణకు దిగాడు. అడ్డుకోబోయిన బోయ నెట్టికల్లు (52) తలపై రాడ్‌తో కొట్టడంతో అతను మృతి చెందాడు. నెట్టికల్లు భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ సంఘటనలో బోయ రాజు, బోయ వీరన్న, బోయనరేష్, బోయ అలూరు ఉరుకుందప్ప, బోయ అనిల్, బోయ బంగి రామాంజనేయులు మొత్తం ఆరుగురు నిందితులు ఉన్నట్లు గుర్తించారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి తెలిపారు.

ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి

గచ్చిబౌలి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి వెంకటప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గచ్చిబౌలిలో టీఎస్‌యూటీఎఫ్ శేరిలింగంపల్లి శాఖ మహాసభలు గచ్చిబౌలిలో మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్‌ఎస్, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అనేకమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం శేరిలింగంపల్లి యూటీఎఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జగన్, ప్రధాన కార్యదర్శిగా మధు, ఉపాధ్యక్షులుగా జంగయ్య, సుధానీరజ, కార్యదర్శులుగా అంబేద్కర్, పద్మావతి, దేవేందర్ కరుణాకర్, కన్వీనర్‌గా శ్రీకాంత్, ఆడిట్ కన్వీనర్‌గా శివకుమార్, శ్రీరాములు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు గంజాయి వ్యతిరేక కమిటీ సమావేశం



సీఐ వెంకటేశ్‌కు ఆహ్వాన పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

జీడిమెట్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గంజాయి వ్యతిరేక కమిటీ సమావేశాన్ని మంగళవారం సీపీఐ జగద్గిరిగుట్ట కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు సమావేశానికి హాజరు కావాలని కోరుతూ సోమవారం జగద్గిరిగుట్ట సీఐ వెంకటేష్, కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ నాయకులు సాయిపంతులు, మైసమ్మనగర్, శ్రీనివాస్‌నగర్, లెనిన్‌నగర్, మొద్దూంనగర్ కమిటీ సభ్యులకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. గంజాయి రహిత జగద్గిరిగుట్టగా మార్చేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ప్రవీణ్, హరినాథ్, బాబు, వెంకటేష్, జంబూ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక సోమవారం పూజలు

చందానగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీక సోమవారం సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు. శిల్పా ఎన్క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయం, అన్నపూర్ణ ఎన్క్లేవ్ సాయిబాబా ఆలయం, చందానగర్ వెంకటేశ్వరస్వామి, రెడ్డికాలనీ రామాలయం, హుడాకాలనీ శివాలయం, లక్ష్మీగణపతి ఆలయం, శివాజీనగర్ కట్ట మైసమ్మ ఆలయ ప్రాంగణంలోని శివాలయం తదితర ఆలయాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు పూజలు చేశారు.

ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి

గచ్చిబౌలి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి వెంకటప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గచ్చిబౌలిలో టీఎస్‌యూటీఎఫ్ శేరిలింగంపల్లి శాఖ మహాసభలు గచ్చిబౌలిలో మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్‌ఎస్, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అనేకమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం శేరిలింగంపల్లి యూటీఎఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జగన్, ప్రధాన కార్యదర్శిగా మధు, ఉపాధ్యక్షులుగా జంగయ్య, సుధారాణిరజ, కార్యదర్శులుగా అంబేడ్కర్, పద్మావతి, దేవేందర్ కరుణాకర్, కన్వీనర్‌గా శ్రీకాంత్, ఆడిట్ కన్వీనర్‌గా శివకుమార్, శ్రీరాములు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోటీల్లోని దృశ్యం

ఉత్సాహంగా పికిల్‌బాల్ పోటీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ పికిల్‌బాల్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. సోమవారం మాదాపూర్‌లో రిజర్వ్ స్పోర్ట్స్ ఎరీనాలో రసవత్తరంగా జరిగిన ప్లేఆఫ్స్ పోటీలను వీక్షించేందుకు మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ స్టార్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి విచ్చేశారు. లీగ్ దశ ఆఖరి మ్యాచ్‌ల్లో క్రెడికాన్ టైటాన్స్, ఆల్ స్టార్స్ డైనమోస్, రాప్టర్స్ జట్లు విజయం సాధించి, ప్లేఆఫ్స్ బెర్త్‌లను ఖరారు చేసుకున్నాయి. వచ్చే నెల 13 ఫైనల్ జరగనుంది.



రోడ్డుపై పొంగుతున్న మురుగు

మ్యాన్‌హోల్ ధ్వంసం.. రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

హైటెక్ సిటీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ నుంచి పర్వత్‌నగర్ వెళ్లే మార్గంలో మ్యాన్‌హోల్ ధ్వంసం కావడంతో రహదారిపై మురుగునీరు ప్రవహిస్తుంది. అయ్యప్ప సొసైటీ నుంచి పర్వత్‌నగర్ వెళ్లే మలుపులో నిత్యం మురుగు ప్రవహిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోడ్ల కూడలి కావడంతో ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. అయితే సిగ్నల్ వద్దే మురుగు ప్రవహిస్తుండటంతో దుర్వాసనతో ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు చెబుతున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతిచెందిన వ్యక్తి

చందానగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్ 6 వెలుపల ఈ నెల 9న మధ్యాహ్నం సుమారు 40 ఏళ్ల వయసున్న వ్యక్తి పడిఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చెరుకుని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. వివరాల కోసం 9490 617118, 87126 63184 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు సూచించారు.



నూతన సభ్యులతో కార్పొరేటర్ శ్రీకాంత్

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

మియాపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ టీకే ఎన్క్లేవ్ కాలనీకి నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులకు మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ అభినందనలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పద్మ, ధనుంజయ్, మోహన్ రెడ్డి, వాహిని, ప్రభుసింగ్, సదానందం లక్ష్మణ్, నాగేశ్వరావు, రాయల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఆరుగురి రిమాండ్

హైదర్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే రెండు కుటుంబాల మధ్య ఘర్షణను అడ్డుకోబోయిన ఒక వ్యక్తి హత్యకు గురయ్యారు. కేపీహెచ్‌బీ కాలనీలో మూడు రోజుల క్రితం జరిగిన హత్య కేసులో 6 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీకి చెందిన హనుమంతు, తిరుమలనాయుడు వారి కుటుంబాలతో సహా కేపీహెచ్‌బీలో ఉంటూ పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్నారు. ఇటీవల వారి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి తనను కూడా పారిశుధ్య కార్మికునిగా ఉద్యోగం ఇప్పించాలని కోరాడు. వీరు దాన్ని పట్టించుకోకపోవడంతో హనుమంతు, తిరుమల నాయుడిపై ఆగ్రహం పెంచుకున్న రాజు, ఇతరులతో కలిసి వారిపై ఘర్షణకు దిగాడు. అడ్డుకోబోయిన బోయ నెట్టికల్లు (52) తలపై రాడ్‌తో కొట్టడంతో అతను మృతి చెందాడు. నెట్టికల్లు భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ సంఘటనలో బోయ రాజు, బోయ వీరన్న, బోయనరేష్, బోయ అలూరు ఉరుకుందప్ప, బోయ అనిల్, బోయ బంగి రామాంజనేయులు మొత్తం ఆరుగురు నిందితులు ఉన్నట్లు గుర్తించారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి తెలిపారు.

భయపెడుతున్న వీధి కుక్కలు

- కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెల రోజుల్లో 758 కుక్కకాటు కేసులు
- రోడ్లపై తిరగాలంటే భయపడుతున్న ప్రజలు
- పిల్లల విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు
- నియంత్రణ చర్యలు చేపట్టని అధికారులు

కూకట్‌పల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. పలు కాలనీల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా స్థానికులను వెంటాడి కరుస్తున్నాయి. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పీహెచ్‌సీల్లో గత నెల రోజుల్లో 758 మందికి కుక్కకాటు ఇంజక్షన్‌లు ఇచ్చారు. ప్రతిరోజూ 20కి పైగా కుక్కకాటు బాధితులు ఒక్క బాలానగర్ పీహెచ్‌సీ పరిధిలోనే ఉంటే మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉందో లెక్కలు చూస్తే అర్థమవుతుంది.

కార్మికులపై దాడి..

కూకట్‌పల్లి, బాలానగర్, మూసాపేటతో పాటు పలు డివిజన్‌లలో నిత్యం ఎక్కడో ఓ చోట ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారు. కుక్కల నియంత్రణ అధికారులు కుక్కలను పట్టుకుని స్టెరిలైజేషన్ చేసి తిరిగి వాటిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలివేస్తున్నారు. దీంతో పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. బాలానగర్‌లో ఆదివారం ఉదయం రోజులాగే పారిశుధ్య పనిచేస్తున్న సమయంలో మానసికంగా బాగాలేని వీధి కుక్క ఒక్కసారిగా కార్మికులపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయానికి కారణమైన కుక్కను కుక్కల నియంత్రణ అధికారులు అదేరోజు సాయంత్రం పట్టుకున్నారు. కార్మికులకు యాంటీ రేబీస్ ఇంజక్షన్ ఇచ్చారు.

చిన్నపిల్లల పరిస్థితిపై ఆందోళన..

రోడ్లపై వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా వీధి కుక్కలు దగ్గరకు వచ్చి దాడులు చేస్తున్నాయి. పెద్దలు కుక్కల దాడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తారు. అయినప్పటికీ ఒక్కోసారి కుక్కకాటు నుంచి తప్పించుకోలేరు. మరి చిన్నపిల్లల పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలు ఇలా..

వీధి కుక్కల దాడుల విషయంలో ఇటీవలే సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. జనాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలలో వీధి కుక్కలను నియంత్రించాలని అధికారులకు పలు సూచనలు చేసింది. ఈ విషయమై కూకట్‌పల్లి వెటర్నరీ డాక్టర్ దీపాంకర్‌ను వివరణ కోరగా ఇప్పటికే విద్యా సంస్థలు, జిమ్‌లు, ఆస్పత్రులు, బస్టాండ్ తదితర ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.



కుక్క దాడిలో అయిన గాయాన్ని చూపుతున్న పారిశుధ్య కార్మికురాలు

కుక్కకాటును నిర్లక్ష్యం చేయొద్దు

కూకట్‌పల్లిలోని పలు పీహెచ్‌సీలలో కుక్కకాటు ఇంజక్షన్‌లు అందుబాటులో లేకపోవడంతో అందరికి ఇక్కడే ఇంజక్షన్‌లు ఇస్తున్నాం. అక్టోబరు మాసంలో 758 మందికి ఇంజక్షన్‌లు ఇచ్చాం. నవంబరులో 7వ తేదీ వరకు 194 ఇంజక్షన్‌లు ఇచ్చాం. కుక్కకాటును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు. వెంటనే సమీపంలోని ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని టీకా వేయించుకోవాలి. 3, 7, 28 రోజుల్లో టీకాలు తప్పకుండా తీసుకోవాలి.

\- డాక్టర్ పద్మావతి, బాలానగర్ పీహెచ్‌సీ



ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన ఉపకమిషనర్ శశిరేఖ

చందానగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్-21 ఉపకమిషనర్ శశిరేఖ అధికారులను ఆదేశించారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 4, ఇంజనీరింగ్ విభాగానికి 5 ఫిర్యాదులు వచ్చాయని కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఉపకమిషనర్ శశిరేఖ

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో..

గచ్చిబౌలి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉందని, అన్ని ప్రాంతాల్లో చెత్తకుప్పలు ఉన్నాయని సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు. కొండాపూర్, అంజయ్యనగర్, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయని కొండాపూర్ రాఘవేంద్రకాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గచ్చిబౌలి అంజయ్యనగర్‌లోని హౌసింగ్‌బోర్డులో ఎకర 20గుంటల భూమి (పార్కు)ని కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలను కూల్చడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని జనం కోసం సంస్థ చైర్మన్ కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని కాపాడాలని కోరారు.

చెరువు కట్టపై చెత్త

- దుర్వాసనతో స్థానికులకు ఇబ్బందులు
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు

మియాపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎంతో ఆహ్లాదకరంగా ఉండాల్సిన చెరువు కట్ట చుట్టూ ప్రదేశాలు కొందరి నిర్లక్ష్యం కారణంగా చెత్త డంపింగ్ యార్డులుగా మారాయి. డ్రైనేజీ మురుగు పొంగి పొర్లడం, అందులోనే చెత్తను వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. దోమలు, ఈగలకు నిలయంగా మారడంతో వాకింగ్ కోసం వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మియాపూర్ దీప్తిశ్రీనగర్ రేగుల కుంట చెరువుకు పక్కనే ఉన్న రోడ్డును ఆనుకొని డ్రైనేజీ కాల్వ ఉంది. ఈ కాల్వ పొంగి చెరువులోకి మురుగు నీరు చేరుతోంది. అదే దారిలో డంపింగ్ యార్డు ఉండటంతో చెత్త తీసుకెళ్లే పారిశుధ్య ఆటోల వారు కొంత చెత్తను చెరువు వద్ద పడేస్తున్నారు. సమీప కాలనీల్లోని వారు కూడా తమ ఇళ్లలోని చెత్తను రోడ్డుకు ఇరువైపులా, చెరువులో వేస్తున్నారు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధంతో పాటు దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. చెరువు సమీపంలో 25కు పైగా ఆలయాలు ఉన్నాయి. నిత్యం వందలాది మంది భక్తులు చెరువు పక్క నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు.




రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త

టిఫిన్ సెంటర్‌గా మారిన షీ టాయిలెట్

- ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు
- ఆదాయ వనరులుగా మారుతున్న వైనం
- పర్యవేక్షణ పట్టించుకోని అధికారులు
- మండిపడుతున్న ప్రజలు

మియాపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యం కోసం జీహెచ్‌ఎంసీ అందుబాటులోకి తెచ్చిన షీ టాయ్‌లెట్‌లు కొందరికి ఆదాయ వనరులుగా మారాయి. జీహెచ్ఎమ్‌సీ దగ్గర కేవలం రూ.600లకు అద్దెకు తీసుకున్న కొందరు దానిని ప్రైవేట్ వ్యక్తులకు రోజుకు రూ.1500లకు అద్దెకు ఇచ్చి వ్యాపారం చేసుకుంటున్నారు. ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన షీ టాయ్‌లెట్‌లు నిర్వహించకుండా ప్రైవేటు వ్యక్తులకు హోటల్ నిర్వహించుకునేందుకు ఇచ్చిన వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మియాపూర్ మైత్రీ కమాన్ వద్ద మహిళల కోసం ప్రత్యేకంగా షీ టాయ్‌లెట్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. లీజుకు తీసుకున్న వారు కొన్నాళ్ల పాటు బాగానే నిర్వహించారు. అయితే కొన్ని నెలలుగా నిర్వహణ లేకుండా వదిలేశారు. పనికి రాకుండా మారిన టాయ్‌లెట్ కంటైనర్‌కు తాళాలు వేసి ఉంచారు. తర్వాత ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇచ్చారు. ఒకప్పటి షీ టాయ్‌లెట్ నేడు టిఫిన్ హోటల్‌గా మారింది. సంబంధిత అధికారులు దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



మూతపడిన షీ టాయిలెట్ కంటైనర్‌లో ఏర్పాటు చేసిన హోటల్



పాస్టర్స్ ఫెలోషిప్‌లో పాల్గొన్న పాస్టర్లు, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

మొగులమ్మ కాలనీలో పాస్టర్స్ ఫెలోషిప్

హైదర్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ కాలనీలోని సీబీసీ ప్రార్థన మందిరంలో పాస్టర్ శామ్యుల్ ఆధ్వర్యంలో సోమవారం పాస్టర్స్ ఫెలోషిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాస్టర్లు ఇజ్రాయిల్, సత్యంరాజు, దేవదాసు, జాన్‌పాల్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్‌నగర్‌కు చెందిన షేక్ సిరాజ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హోప్ ఆఫ్ హంగర్ సంస్థ సహకారంతో వైద్యం కోసం రూ.5వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పేద ప్రజలకు సాయం చేస్తున్న సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రవికిరణ్, కృష్ణారావు, మీరయ్య, షహీరా, సుజాత తదితరులు పాల్గొన్నారు.



అసిస్టెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న సీఐటీయూ నాయకులు

పారిశుధ్య కార్మికులపై అధికారుల వేధింపులు

- అసిస్టెంట్ కమిషనర్‌కు సీఐటీయూ నాయకుల ఫిర్యాదు

నిజాంపేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మహిళా పారిశుధ్య కార్మికులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న మహిళా కార్మికులపై అధికారులు వేధింపులకు పాల్పడుతున్నట్లు తెలిసిందని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ బాచుపల్లి మండల నాయకులు స్వామి, బాలాపీర్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు అవార్డులు అందజేస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి

చెత్త సేకరణ కార్మికులకు అవార్డులు అందజేత

గచ్చిబౌలి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే ఆటో కార్మికులకు ఉపకమిషనర్ ప్రశాంతి అవార్డులు అందజేశారు. సర్కిల్ పరిధిలో క్రమం తప్పకుండా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్న వారిని గుర్తించి ప్రతినెలా వారికి అవార్డులు అందజేసి సత్కరిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. కార్మికులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చెత్త సేకరిస్తున్న కార్మికులను సత్కరిస్తామని చెప్పారు. గోపాల్, రాములు, నర్సింహ, సురేష్, సూర్యనారాయణ, విజయ్‌లను సత్కరించి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 25, వంకాయ 45, బెండకాయ 45, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 40, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, గోబిపువ్వు 30, దొండకాయ 55, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 70, బీట్‌రూట్ 40, క్యాప్సికం 40, ఆలుగడ్డ 26, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న బాలానగర్ ఇన్‌చార్జి డీసీపీ కోటిరెడ్డి

రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడాలి

- బాలానగర్ ఇన్‌చార్జి డీసీపీ కోటిరెడ్డి
- 20 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

కూకట్‌పల్లి/జీడిమెట్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడాలని బాలానగర్ ఇన్‌చార్జి డీసీపీ కోటిరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా, ఇటీవల జగద్గిరిగుట్టలో జరిగిన రౌడీషీటర్ హత్య నేపథ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని 20 మంది రౌడీషీటర్లకు సోమవారం బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా, నేరప్రవృత్తిని వీడకుండా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే నగర బహిష్కరణ, పీడీ యాక్ట్ నమోదు చేయడంతో పాటు బైండోవర్ చేస్తామన్నారు. పాత నేరాలలో పొందిన బెయిల్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని డీసీపీ హెచ్చరించారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఆయా సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలని, బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రౌడీషీటర్ల కదలికలపై అనుమానం వస్తే వెంటనే అదుపులో తీసుకుని బైండోవర్ చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లతో బాండ్ పేపర్‌పై చట్ట వ్యతిరేక చర్యలలో పాల్గొనబోమని లిఖిత పూర్వకంగా హామీ తీసుకుని, రెండు లక్షల సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, జీడిమెట్ల సీఐ శ్యామ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం



ఎర్రగడ్డలోని పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు

ఎర్రగడ్డ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ నేడు జరగనుంది. ఇందుకు సర్వం సిద్ధమైంది. ఎర్రగడ్డ డివిజన్‌లో 63 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో మూడు నుంచి నాలుగు బూత్‌లను ఏర్పాటు చేశారు. వీటిని అధికారులు సోమవారం పరిశీలించారు. అన్ని కేంద్రాల పోలీసులు, కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది

పోలింగ్‌కు సర్వం సిద్ధం

● ఏర్పాటల్లో అధికారులు, సిబ్బంది



ఎర్రగడ్డలోని పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు

ఎర్రగడ్డ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ నేడు జరగనుంది. ఇందుకు సర్వం సిద్ధమైంది. ఎర్రగడ్డ డివిజన్‌లో 63 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో మూడు నుంచి నాలుగు బూత్‌లను ఏర్పాటు చేశారు. వీటిని అధికారులు సోమవారం పరిశీలించారు. అన్ని కేంద్రాల పోలీసులు, కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

టీవీ సీరియల్, ఓటీటీ కార్మికులకు సెలవు

బంజారాహిల్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో నేడు టీవీ సీరియల్, ఓటీటీ నిర్మాతలు కార్మికులకు సెలవు ఇస్తున్నట్టు తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నిర్ణయం తీసుకుంది. కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఫెడరేషన్ ప్రకటించింది.

కొనసాగుతున్న పంపిణీ

బోరబండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా బోరబండ, రహ్మత్ నగర్ డివిజన్ల పరిధిలో ఓటర్లకు నగదు, కానుకల పంపిణీ కొనసాగుతోంది. గల్లీగల్లీలో ఉన్న ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఓటరు స్లిప్పులు, ఆధార్‌కార్డులతో వచ్చిన వారు అసలైన ఓటర్లని నిర్ధారించుకున్న తర్వాత, కచ్చితంగా తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని హామీ తీసుకుని నగదు, కానుకలు అందజేస్తున్నారు. ఓటర్లకు ఫోన్లు చేసి పిలిపించి మరీ అందిస్తున్నారు.



భోజనం చేస్తున్న మహిళా సిబ్బంది



పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది



ఎన్నికల సామాగ్రి తీసుకెళ్తున్న అధికారులు



పోటీల్లోని దృశ్యం

ఉత్సాహంగా పికిల్‌బాల్ పోటీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ పికిల్ బాల్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. సోమవారం మాదాపూర్‌లో రిజర్వ్ స్పోర్ట్స్ ఎరీనాలో రసవత్తరంగా జరిగిన ప్లేఆఫ్స్ పోటీలను వీక్షించేందుకు మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ స్టార్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి విచ్చేశారు. లీగ్ దశ ఆఖరి మ్యాచ్‌ల్లో క్రెడికాన్ టైటాన్స్, ఆల్ స్టార్స్, డైనమోస్, రాప్టర్స్ జట్లు విజయం సాధించి, ప్లేఆఫ్స్ బెర్త్‌లను ఖరారు చేసుకున్నాయి. వచ్చే నెల 13న ఫైనల్ జరగనుంది.

నిమ్స్ ఉద్యోగుల నిరసన

నిమ్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని నిమ్స్ టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో ఉద్యోగులు సోమవారం నిరసన తెలిపారు. ప్రమోషన్లు ఇవ్వడం లేదని, బ్యాక్ డోర్ ఎంట్రీలపై విచారణ చేయాలని, రేడియాలజీ ఉద్యోగి సురేంద్ర సింగ్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారంతా డైరెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

పంజాగుట్ట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ డివిజన్ చింతల్ బస్తీలోని శ్రీ బోలా శంకర్ భక్త సమాజ్ మండలి వారి ఆధ్వర్యంలో ఉమా నాగలింగేశ్వర దేవస్థానం జీర్ణోదరణ(శివలింగ నంది) ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన ప్రత్యేక పూజల మధ్య సోమవారం జరిగింది. స్థానిక కార్పొరేటర్ పి.విజయారెడ్డి హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శ్రీ బోలా శంకర్ భక్త సమాజ్ సభ్యులతోపాటు బస్తీ వాసులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కార్పొరేటర్ విజయారెడ్డి



కార్తీక సోమవారం సందర్భంగా సనత్‌నగర్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో స్వామి వారికి ప్రత్యేకంగా మిఠాయిలతో అలంకరణ

● బేగంపేట, ఆంధ్రజ్యోతి



మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్‌ను అభినందిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్‌ను బోరబండ సైట్-1 అక్బరీ మసీదు కమిటీ ప్రతినిధులు ఆయన నివాసంలో సత్కరించారు. మైనార్టీల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదు కమిటీ ఉపాధ్యక్షుడు ఎం.ఎ.సత్తార్, కార్యదర్శి మహ్మద్ జహంగీర్, కమిటీ సభ్యులు అబ్దుల్ ఖదీర్ సిద్దిఖీ, షేక్ షఫియుద్దీన్, మహ్మద్ ఇషాక్ అహ్మద్, మహ్మద్ ఆరీఫ్ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు

● బోరబండ, ఆంధ్రజ్యోతి



మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ అజారుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.గంటా మల్లేష్, గంటా శ్రీనివాస్ తదితరులు

● బోరబండ, ఆంధ్రజ్యోతి



శ్యామలకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న డా.సీపీ యాదవ్ తదితరులు

బేగంపేట ట్రాఫిక్ ఏఎస్ఐకి డాక్టరేట్

బేగంపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బేగంపేట ట్రాఫిక్ ఏఎస్ఐ వి.శ్యామలకు మ్యాజిక్ ఆర్ట్స్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆదివారం సాయంత్రం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఛైర్మన్ డా. సీపీ యాదవ్, అమెరికన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డా. రాజేంద్ర సాయి తదితరులు శ్యామలను సన్మానించి డాక్టరేట్ పట్టాను అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు అథ్లెటిక్స్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలను సాధించడం వంటి విభిన్న అంశాల్లో ప్రతిభ చూపుతున్నందుకు శ్యామలకు డాక్టరేట్ రావడంపై ట్రాఫిక్ అధికారులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు.